## టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులు వచ్చేస్తున్నాయ్

4వ పేజీలో..



keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
మంగళవారం 21, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



3 లో

## బంగారు తల్లితో పేద కుటుంబాల్లో వెలుగు నింపింది కాంగ్రెస్సే

## మంత్రి చేతుల మీదుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ

4 లో



## కేంద్రంపై సంయుక్త పోరుకు

# సిద్ధమవ్వాలి

### ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు

(చింతకాని-కెరటం న్యూస్) :

రైతులు కార్మిక రంగంపై వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సంయుక్తంగా పోరు నిర్వహించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలో రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి వెంకట నర్సయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ,సిఐటియూ మండల కమిటి సమావేశంలో నున్నా మాట్లాడుతూ ప్రపంచీకరణ విధానాల అమలుతో రైతులకు కనీస మద్దతు ధరల దొరకడం లేదని, ఉపాధి హామీ, ఆహార భద్రత, కనీస వేతనాలు లేకుండా పోతున్నాయని వివరించారు. మోడీ చెప్పే అచ్ఛేదిన్ రైతులకు, వ్యవసాయ కార్మికులకు కాదని మిగతా 2లో..



## ఇంటర్మీడియెట్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్
- ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష

(ఖమ్మం-కెరటం న్యూస్):

మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు సాఫీగా, పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 15 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 4వ ఎథిక్స్ ఆండ్ హ్యూమన్ వ్యాల్యూస్, మార్చి 6న ఇన్విరాన్ మెంట్ పరీక్షలు, 15 మార్చి నుండి ఇతర సబ్జెక్టుల పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ స్టేట్ బోర్డు, హైదరాబాద్ ఆదేశాలను జారిచేసిన క్రమంలో జిల్లాలో పరీక్షల నిర్వహణకు 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి కేంద్రాల్లో 17,890 మంది మొదటి, 17,967 రెండవ సంవత్సరం మొత్తంగా 35, 857 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్, థియరీ పరీక్షల ప్రశ్నపత్రాల భద్రపర్చుటకు పటిష్ట ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు పరీక్షా కేంద్రాలకు నిరంతరాయంగా మిగతా 2లో..



## కేంద్రంపై సంయుక్త పోరుకు

# సిద్ధమవ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. ప్రధాని మోడీ రైతుల పోరాటాన్ని పంజాబ్‌లో ఒక ప్రాంతానికి చెందినదని తక్కువ చేసి మాట్లాడారని కానీ దేశవ్యాప్తంగా విస్తరించి మోడీ నోరు మూయించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఉద్యమంలో వ్యవసాయ కార్మికులు కూడా కలిసి రావడం వల్లే ఉద్యమం తీవ్రమై కేంద్రం దిగిరావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మతోన్మాదులు, కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఉద్యమానికి ఇది సరైన సమయమని వివరించారు.బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి దాదాపు రూ.30 వేల కోట్లు (45 శాతం) తగ్గించారని విమర్శించారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు అన్యాయం జరిగిందని అన్నారు. తీవ్ర స్ధాయిలో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5 న చలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ,సిఐటియూ జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు,వ్యవసాయకార్మిక సంఘం నాయకులు వత్సవాయి జానకి రాములు,సిఐటియూ మండల కన్వీనర్ గడ్డం రమణ,రైతు సంఘం మండల అధ్యక్షులు మద్దిన్ని బసవయ్య,నాయకులు ఆలస్యం రవి,నన్నక కృష్ణమూర్తి,బల్లి వీరయ్య,రాచబంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ వేటు

(ఖమ్మం-కెరటం న్యూస్):

విధుల నిర్వహణలో వైఫల్యం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, సరుకుల దుర్వినియోగం పై మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుక బడిన తరగతుల సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, ఎర్రుపాలెం ప్రిన్సిపాల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎండి.నసీమా బేగంను సస్పెన్షన్ విధిస్తూ, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డి. మల్లయ్య బట్టు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. కార్యదర్శి అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్లరాదని ఆ ఉత్తర్వుల్లో ఆయన ఆదేశించారు. బెల్లంపల్లి మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. నిరోషాను ఎర్రుపాలెం మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేస్తున్నట్లు మరో ఉత్తర్వుల్లో కార్యదర్శి పేర్కొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి..)



విద్యుత్ చేయాలని, పరీక్షల సమయంలో సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గదిలో సిసి కెమెరా ల నిఘాలో ఉన్నట్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుమతించకూడదని ఆయన తెలిపారు. త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. కేంద్రం దగ్గర్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన అన్నారు. కేంద్రం లోపల, పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, ఎస్బి ఏసిపి డి. ప్రసన్నకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, ఆర్సీవోలు జ్యోతి, ప్రత్యూష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## 'మన ఊరు-మన బడి'లో పాఠశాలల అభివృద్ధి పనులు ఏప్రిల్ నెలాఖరు లోగా

# పూర్తి చేయాలి..

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

(ఖమ్మం-కెరటం న్యూస్):

మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు-మన బడి కార్యక్రమ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద జిల్లాలో 426 పాఠశాలలను మొదటి విడత లో ఎంపిక చేసి, మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 15 శాతం పాఠశాలల పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకొని, ప్రారంభించుకున్నట్లు ఆయన అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని, పనులు దగ్గరుండి పూర్తి చేయించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన వరకు ఎంబి రికార్డులు నమోదు చేసి, ఎఫ్టివోలు జనరేట్ చేయాలన్నారు. పనుల పూర్తిలో 29 శాతమే నమోదులు చేసినట్లు ఆయన తెలిపారు. రికార్డు నమోదు చేయకపోవడం, ఎఫ్టివోలు జనరేట్ చేయక పోవడంతో చెల్లింపులు ఆలస్యం అవుతున్నట్లు ఆయన అన్నారు. మంజూరు అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. పనులు ఈ విద్యా సంవత్సరం లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, డిఆర్డీఓ విద్యాచందన, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇలు, డిఇలు, ఏఇలు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తల్లి పథకంతో పేదింటి కుటుంబాల్లో వెలుగు నింపింది కాంగ్రెస్సే

**బడ్జెట్ పెరిగింది తప్పా.. కల్యాణ లక్ష్మీ పథకం నిధులు పెరగలేదు**

**కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో భట్టి విక్రమార్క**



**బోనకల్, కెరటం న్యూస్**

బోనకల్ మండల కేంద్రములోని రైతు వేదికనందు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే భారం అనుకునే సంఘటనలు చూసి పేద కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ హయాంలో బంగారు తల్లి పథకాన్ని తీసుకొచ్చామని గుర్తు చేశారు.బంగారు తల్లి పథకంతో పేదింటి కుటుంబాల్లో వెలుగూ నింపినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు బడ్జెట్ నేడు బడ్జెట్ మూడూ లక్షల కోట్లకు పెరిగిందని కానీ కల్యాణ లక్ష్మీ పథకానికి మాత్రం లక్ష నూట పదహార్లు మాత్రమేనని ఇస్తున్నారని అన్నారు.పెరిగిన బడ్జెట్ ప్రకారం పథకానికి ప్రభుత్వం నిధులు పెంచుకుంటే బాగుంటదని ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ అన్నారు. ఆర్హులైన ప్రతీ ఒక్కరికీ కల్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని కోరారు.ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరుకునే వాళ్ళలో తాను ముందుంటనని అన్నారు.

# షర్మిలమ్మ పై దాడికి నిరసనగా శంకర్ నాయక్ దిష్టిబొమ్మ దగ్ధం



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

వైఎస్ షర్మిలమ్మ ప్రజా ప్రస్థానం పాదయాత్రతో పేరుతో ప్రజల్లోకి వెళ్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ. పాలక పక్షం చేసేటటువంటి అవినీతి నీ ప్రశ్నిసున్నందుకు షర్మిలమ్మకు వచ్చేటటువంటి ప్రజా ఆధారానను తట్టుకోలేక మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మరియు అతని గుండాలు షర్మిలమ్మ పై దాడికి పాల్పడడం జరిగింది. ఈ దాడిని తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాబోయే రోజుల్లో శంకర్ నాయక్ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు షర్మిలమ్మకు తక్షణమే శంకర్ నాయక్ క్షమాపణ చెప్పాలని ప్రభుత్వము పెట్టినటువంటి కేసులను వాపస్ తీసుకోవాలని లేని పక్షంలో మా పోరాటం ఉధృతం చేస్తామని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు మరలా పాల్పడితే ఏ ఒక్కరు కూడా క్షమించరు ఇకనైనా మీ బుద్ధి మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్ విద్యార్థి విభాగం నాయకులు సుభాష్. మనోహర్. అమన్ చందు. అశ్వంత్. తిరుమలాయపాలెం ఎస్టి మండల అధ్యక్షులు సీతారాం నాయక్. ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ పంపు సెట్ల ఆటో స్టార్ట్‌లు తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా**



**కొణిజర్ల, కెరటం న్యూస్**

వ్యవసాయ విద్యుత్ మోటార్ల ఆటో స్టార్ట్ లు తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల మండల కేంద్రము విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రైతులు ఆటో స్టార్ట్ లు ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు అని విద్యుత్ సరఫరా లో అవాంతరాలు ఎదురైనా రైతులు విద్యుత్ మోటార్ల వద్ద వేచి ఉండకుండా కరెంటు సరఫరా జరిగినప్పుడు ఆటో స్టార్ట్ వల మోటార్ల నడుస్తున్నాయి అని దీని వల్ల రైతులకు ఒత్తిడి లేకుండా సాగునీరు పంటలకు అందించడం జరుగుతుంది అని అన్నారుల. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రైతులు ఉపయోగించడం నేరం అవుతుందా అని ప్రశ్నించారు ఆటో స్టార్ట్ లు తొలగింపు రైతులు వ్యవసాయ మోటార్ల వద్ద కాపురాలు పెట్టించే పరిస్థితికి నెట్టుతుంది అని అన్నారు ప్రభుత్వం వెంటనే వ్యవసాయ పంపు సెట్లు ఆటో స్టార్ట్‌లు తొలగింపు ఉపసంహరించుకోవాలని లేనిచో రైతులను సమీకరించి పోరాటం పెద్ద ఎత్తున నిర్వహిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రైతు సంఘం సినీయర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబరావు మండల అధ్యక్షులు దారగాని రాములు కార్యదర్శి యర్రమల మాధవరెడ్డి , మోత్కూరి వెంకటేశ్వరరావు,తాతా వెంకయ్య, చింతనిప్పు నరిసింహారావు,చల్లా నారాయణ, అన్నవరపు వెంకటేశ్వరరావు, జోనబోయిన అంజయ్య, బుర్రి గోపయ్య, జట్లా రవి, దుగిని అజయ్, హరిచంద్, మైహిబుఅలీ , నాగేశ్వరరావు, గిరి, సాంబశివరావు చింతనిప్పు సూరయ్య, యసా వెంకయ్య, మోసా, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు

# చిన్న పత్రికలని చిన్నచూపు చూసే ధోరణి మారాలి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈరోజు మన జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఇల్లు లేని ప్రతి జర్నలిస్టుకు అలాగే చిన్న పత్రికలని చిన్నచూపు చూసే ధోరణి మారాలని చిన్న పెద్ద అన్ని పత్రికలు పనిచేసే వారికి సమానంగా ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని అలాగే దేవాదాయ శాఖలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగి శ్రీమతి సమత ను వేధించిన బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే చట్ట ప్రకారం శిక్షించాలని 192 వ సర్వే నంబర్లు సర్పంచ్ తన ఇష్టాసారంగా ప్లాట్లను అమ్ముకుంటున్నాడని దీనిపై సమగ్ర విచారణ జరపాలని అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని తదితర సమస్యలపై బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక భిన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ గుంతేటి వీరభద్రం కో కన్వీనర్స్ పెరుగు వెంకటరమణ యాదవ్ ,భద్రు నాయక్,ఆర్ పి ఐ పార్టీ అధ్యక్షులు నకిరికంటి సంజీవరావు,మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ ,కే రామారావు మరియు ఐక్యవేదిక నాయకులు దేవప్పంగు సుదర్శన్, జంగిపల్లి రవి ,అబ్దుల్ రెహమాన్ శ్రీమతి ఉపేంద్ర శ్రీమతి రమ్య పింగిలి రమ్య తదితరులు పాల్గొన్నారు

# తారకరత్న పార్థివ దేహానికి నామ నివాళి



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరరావు గారు సోమవారం హైదరాబాద్ లో తారకరత్న పార్థివ దేహానికి పూల మాల వేసి నివాలర్పించి, సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా తారకరత్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థించారు.తారకరత్న కుటుంబం తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. తారకరత్న చిన్న వయసులోనే మృత్యువాత పడడం ఎంతో బాధాకరమని నామ విచారం వ్యక్తం చేశారు.

# మధిర మండలం, టౌన్‌లో బీఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటన





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

నేడు మధ్యాహ్నం నుండి మధిర మండలం టౌన్ లో బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించనున్నారు అందులో భాగంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి మధిర టౌన్ తో పాటుగా మండలంలోని మహాదేవపురం, చిలుకూరు, ఖమ్మంపాడు, నిధానపురం, మాటూర్ పేట, మాటూర్ గ్రామాల్లో పర్యటిస్తారు. కావునా ఈ కార్యక్రమాల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనగలరని కోరుతున్నాము.

# టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులు వచ్చేస్తున్నాయ్

**మంత్రి పువ్వాడ సూచనలతో మార్చిలో అందుబాటులోకి 16 ఏసీ స్లీపర్ బస్సులు**

**కొత్త బస్సును పరిశీలించి, ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై ఆరా సంస్థ ఎండి ఆరా**




**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించేందుకు రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికే కొత్త సూపర్ లగ్జరీ, నాన్ ఏసీ స్లీపర్, సీటర్ కమ్ స్లీపర్ బస్సులను ప్రారంభించిన సంస్థ.. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు హైటెక్ హంగులతో ఏసీ స్లీపర్ బస్సులను రూపొందించింది. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులు మార్చి నెలలో అందుబాటులోకి రాబోతున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో ఈ బస్సులను సంస్థ నడపనుంది.నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరిగానే ఏసీ స్లీపర్ బస్సులకు లహరిగా సంస్థ నామకరణం చేసింది. ఆయా బస్సులను మార్చి నెల నుండి అందుబాటులోకి తీసుకురావాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఇప్పటికే సంస్థకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఅర్ ఆదేశాల మేరకు ప్రజా రవాణాను మరింత పటిష్ట పరచి, సేవలను మరింత విస్తరించాలని సంకల్పంతో టిఎస్ ఆర్టీసి ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ లోని బస్ భవన్ ప్రాంగణంలో కొత్త నమూనాతో ఏసీ స్లీపర్ బస్సును టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, పరిశీలించారు. బస్సులో ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించి.. ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణలో మొదటిసారిగా అందుబాటులోకి తీసుకువస్తోన్న టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి. రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) పీవీ ముని శేఖర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ (సీపీఎం) కృష్ణ కాంత్, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ (సీఎంఈ) రఘునాథ రావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(సీటీఎం) జీవన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**బస్సు ప్రత్యేకతలివే...**

12 మీటర్ల పొడవు గల ఏసీ స్లీపర్ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో 30 బెర్తుల సామర్థ్యం ఉంది.బెర్త్ ల వద్ద వాటర్ బాటిల్ పెట్టుకునే సదుపాయంతో పాటు మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంటుంది.ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఏసీ స్లీపర్ బస్సుల్లో వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం కల్పించారు. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూంనకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ స్లీపర్ బస్సుల్లో వైఫై సదుపాయాన్ని కల్పించారు.ప్రతి బస్సులోనూ రెండు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అవి కేబిన్‌లో, బస్సు లోపల ఉన్నాయి. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్ఈడీ బోర్డులుంటాయి.అందులో గమ్యస్థానాల వివరాలు కనిపిస్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సుల్లో ఉంటుంది.

# మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ

**సత్తుపల్లిలో టియుడబ్ల్యు జే డివిజన్ మహాసభలో శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హామీ**

**వనం నాగయ్య, కెరటం న్యూస్**





రానున్న రోజుల్లో సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతులమీదుగా పంపిణీ చేస్తామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హామీ అన్నారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలో నియోజకవర్గ టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్)మహాసభ డివిజన్ అధ్యక్షులు తోట కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై మాట్లాడుతూ త్వరలో పెనుబల్లి పర్యటనకు రానున్న మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పెనుబల్లి మండలంలో జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలాన్ని ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఆయన చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందన్నారు. తదుపరి నియోజకవర్గంలోని సత్తుపల్లితో పాటు కల్లూరు, తల్లాడ, వేంసూరు, మండలాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా మండలాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకే కాకుండా తనకు కూడా తమకు కూడా ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరిక న్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన టిఆర్ఎస్ బహిరంగ సభ లో ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ నేపథ్యంలో ఇప్పటికే ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ప్రభుత్వం ఐదు ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని కేటాయిస్తూ జీవో జారీ చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనేతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం రూ. 100 కోట్లు కేటాయించడంతోపాటు అక్రిడేషన్ లు, హెల్త్ కార్డులు, జారీ చేసిందని గుర్తు చేశారు. కరోనా బారిన పడిన జర్నలిస్టుల కు ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సభలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, ఎంపీపీలు ఫగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసిలు చెక్కిలాల మోహన్ రావు, దిరిశాల ప్రమీల, ఆత్మ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి




**ఐ, ఎఫ్, టి, యు డిమాండ్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో గత నాలుగు నెలల నుండి గ్రామాలలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ అప్పారావు జిల్లా కార్యదర్శి పి రామదాస్ డిమాండ్ చేశారు, ఈరోజు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో అప్పారావు రామదాసు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 12 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్నారు కానీ వారికి నెలవారి వచ్చే వేతనాలు సక్రమంగా రాక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వారి ఆరోపించారు, జిల్లాలో కలెక్టర్ ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేదని, దాదాపు మూడు నెలల నుండి జీతాలు రాక కార్మిక కుటుంబాలు తీవ్ర దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని వారు ఆరోపించారు, కావున వెంటనే జిల్లా అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, ఇప్పటికీ చాలీ చాలని వేతనాలతో జీవనం గడుస్తున్న కుటుంబాలకు వచ్చే వేతనాలు సక్రమంగా రాక ప్రతిరోజు జీతాల కోసం ఎదురుచూస్తున్నారని వారన్నారు, కావున వెంటనే గ్రామపం చాయతీ కార్మికులకు పెండింగ్ జీతాల ను చెల్లించాలని, ఆదివారం సెలవు ఇవ్వాలని, సర్పంచ్ లు కార్యద ర్శుల వేధింపులు నిలిపివేయాలని, లేనియెల్ల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తా మని వారు హెచ్చరించారు, పంచాయతీ కార్మికులు తమ వేతనాల పెంపుదల కోసం బకాయిల కోసం భవిష్యత్తులో జరిగే ఆందోళనకు సిద్ధంగా ఉండాలని వారి పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బిక్షం, నారాయణ, వెంకటేశ్వరరావు, నరేష్, సైదులు, రాజు, రాంబాబు పాల్గొన్నారు

## ఐకెపి కార్యాలయాన్ని యధా స్థానంలో కొనసాగించాలని భట్టి విక్రమార్కకి వినతి

**మధిర, కెరటం న్యూస్**



మధిర పట్టణంలో ఐకెపి కార్యాలయాన్ని మార్చి స్త్రీ శక్తి భవన్ కి వెళ్ళాలని అంటున్నారని అది రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల మహిళలు అంత దూరం వెళ్లలేరని ఇప్పుడున్న కార్యాలయం ఎండిఓ, తహసిల్దార్, బ్యాంకు కార్యాలయంలకి అతి సమీపంలో ఉన్నందువల్ల ఈ ఐకేపీ కార్యాలయాన్ని యధా స్థానంలో కొనసాగించాలని మహిళలు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్త్రీ శక్తి భవన్ కి వెళ్లలేమని మల్లు భట్టి విక్రమార్క గారికి విన్నవించుకు న్నారు... దీనిపై సానుకూలంగా స్పందించిన మల్లు భట్టి విక్రమార్క అధికారులతో మాట్లాడి ఐకెపి భవనాన్ని యధా స్థానంలో కొనసాగేలా చూస్తాం అని అన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు

**- వ్యవసాయ మోటర్ల ఆటో స్టాటర్ల బలవంతపు తొలగింపు ప్రక్రియ ఆపాలి**
**- కరెంటు ఎప్పుడు ఇస్తారో సమయం చెప్పకుండా వ్యవసాయ మోటర్ ఆటో స్టాటర్లు ఎలా తొలగిస్తారు....?**
**- సీపీఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి విమర్శ**



**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

వ్యవసాయానికి అవసరమైన త్రీఫేజ్ విద్యుత్ ఎప్పుడు వస్తుందో సమయం చెప్పకుండా ... వ్యవసాయానికి సరైన సమయంలో కరెంటు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడమే కాక రైతులు అమర్చుకున్న వ్యవసాయ మోటార్ల ఆటో స్టాటర్లను బలవంతంగా రైతు లేని సమయంలో విద్యుత్ అధికారులు తొలగించడం సరైంది కాదని సీపీఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి చేసిన ఎస్.నవీన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ మీటర్ల ఆటో స్టాటర్ల బలవంతపు తొలగింపు ప్రక్రియ ఆపాలని మండల అసిస్టెంట్ సబ్ ఇంజనీర్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. నవీన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సమాచారం ఇవ్వకుండా డైరెక్ట్ గా విద్యుత్ అధికారులు పొలాల్లోకి వెళ్లి రైతు లేని సమయంలో మోటార్ ఆటో స్టాటర్లను మండలంలో అనేక గ్రామాల్లో తొలగిస్తున్నారని వారన్నారు. వ్యవసాయానికి సరైన సమయంలో కరెంటు రావడంలేదన్నారు. వ్యవసాయ బావుల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారని తెలిపారు. సరైన సమయంలో కరెంటు ఇవ్వకపోవడం తో రైతుల అయోమయంలో ఉన్నారని అన్నారు. ఈ గందరగోళం నుంచి రైతులు మోటార్లకు ఆటో స్టాటర్లను ఏర్పాటు చేసుకున్నారని వారు గుర్తు చేశారు. దీనివల్ల కరెంటు వచ్చినప్పుడు రైతులకు ఇబ్బంది లేకుండా ఉందని అన్నారు. గతంలో సమయపాలన లేని కరెంటు ఇవ్వడం వల్ల రాత్రులు నీళ్లు పెట్టుకోవడానికి పొలం దగ్గరికి వెళ్లిన రైతులు అనేక ప్రమాదాలకు గురయ్యే వాళ్ళని గుర్తుచేశారు. మళ్లీ విద్యుత్ అధికారుల వ్యవహార శైలి వల్ల అదే పరిస్థితి పునరావృతం అయ్యేలా ఉందని వారు విమర్శించారు. వ్యవసాయ మోటార్ల ఆటో స్టాటర్లు తొలగింపు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంకాయలపాటి వెంకటేశ్వర్లరావు, కార్యదర్శి వల్లూరు శ్రీనివాసరావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమామ్, గిరిజన సంఘం మండల కార్యదర్శి కుమార్, నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మెషీన్‌లు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ



## శిక్షణ పొందిన 41 మందికి ఉచితంగా కుట్టు మెషీన్ల పంపిణీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రం సుగ్గలవారి తోట నందు మహిళలకు జన శిక్షన్ సంస్తాన్ వారి అధ్వర్యంలో తరుపున ఉచితంగా శిక్షణ ఇచ్చి 41 మంది మహిళలకు ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ మరియు శ్రీ మిత్ర ఫౌండేషన్ అధ్వర్యంలో సమకూర్చిన కుట్టు మెషీన్ లను మంత్రి పువ్వాడ చేతుల మీదగా పంపిణీ చేశారు. స్వయం ఉపాధి టైలరింగ్‌లో శిక్షణ పొందిన కుట్టు మిషన్, ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే ముందు వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉండేందుకు టైలరింగ్ మంచి ఉపాధి అని అన్నారు. కేవలం శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇవ్వడం కాకుండా వారి కల ను సాకారం చేసేందుకు ముందుకొచ్చి కుట్టు మెషీన్లను ఇచ్చేందుకు ముందుకొచ్చిన ఎన్ ఆర్ ఐ ఫౌండేషన, మిత్ర ఫౌండేషన్ లను మంత్రి పువ్వాడ అభినందించారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మందడపు లక్ష్మీ, మక్బూల్, ప్రవీణ్, నాగేశ్వర రావు, పునుకొల్లు రాంబ్రహ్మాం తదితరులు ఉన్నారు.

# దెందుకూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**ముఖ్య అతిథిగా పాల్గొని హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**
**హైదరాబాద్ యశోదా హాస్పిటల్స్ వారి సహకారంతో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు క్యాంప్ ఏర్పాటు చేసిన బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామశాఖ**
**దెందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన లింగాల కమల్ రాజు**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్, బీ.ఆర్.ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారు పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి రిబ్బన్ కట్ చేసి హెల్త్ క్యాంప్ ప్రారంభించారు క్యాంప్ లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు స్వయంగా వైద్య పరీక్షలు చేపించుకొని ఏర్పాట్లు పరిశీలించారు హైదరాబాద్ లోని యశోదా హాస్పిటల్స్ వారి సహకారంతో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు దెందుకూరు బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ క్యాంప్ లో గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటుగా చికిత్స చేసి తగిన మందులు అందించడం జరుగుతుంది. హెల్త్ క్యాంప్ ప్రారంభించిన అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు క్లాస్ రూమ్ కు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గ్యారీ నేరుగా వెళ్లి విద్యార్థులతో మాట్లాడి 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా చదవాలని చదువుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు అల్లు రమాదేవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అమిరినేని వెంకటేశ్వరరావు, నాయకులు కొల్లూరు శ్రీనివాసరావు, పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, గుర్రం భాస్కర్ రావు, మధిర మున్సిపల్ కౌన్సిలర్ యన్నంసెట్టి అప్పారావు, రామాలయ పాలకమండలి చైర్మన్ చల్లా వెంకటేశ్వరరావు, అల్లు అంకబాబు, మండల యూత్ అధ్యక్షుడు అబ్బూరి రామన్, పార్టీ కార్యదర్శి పగిడిపల్లి ఉద్దండ్, పార్టీ విద్యార్థి సంఘం నాయకులు వాల్మీకి పవన్, బన్ను, బుగ్గినేని ప్రవీణ్, వూట్ల నవీన్, గుర్రం అచ్చయ్య, గుర్రం శివ, నాగబాబు, బ్రహ్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయంకు పాఠ్య పుస్తకాలు వితరణ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం 25వ డివిజన్ గాంధీ పార్క్ లో గల గ్రంధాలయంకు స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ మరియు వి.రంజిత్ కుమార్ లు వితరణ చేసిన రూ.50 వేల విలువైన వివిధ పాఠ్యపుస్తకాలు, భారత రాజ్యాంగం, చరిత్ర, పోటీ పరీక్షలు, విజ్ఞాన తదితర పాఠ్యపుస్తకాలను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, మేయర్ పునుకొల్లు నీరజ గారి చేతుల మీదగా గ్రంధాలయం కు అందజేశారు.

## ఏఐసీసీ సభ్యులుగా ఎన్నికైన బట్టి విక్రమార్క, పోదెం వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ కనుబుద్ది దేవా

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 20 దుమ్ముగూడెం :**



ఇటీవల అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎన్నిక కాగా ఈ కమిటీ సభ్యులుగా సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యలు ఎన్నికయ్యారు వీరి ఎన్నిక పట్ల ఇన్చార్జి కనుబుద్ధి దేవా హర్షం వ్యక్తం చేశారు ఈ మేరకు ఆయన సోమవారం బట్టి విక్రమార్కాన్ని పొదెం వీరయ్య లను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ మెంబర్లుగా ఎంపికైన బట్టి విక్రమార్క పొందేం వీరయ్యల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీరి ఇరువురు పేదలకు మధ్యతరగతి ప్రజలకు తమ సేవలు మరింత విస్తృత పర్చాలని కోరారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డిలు దగ్ధం

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 20 దుమ్ముగూడెం:**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డిలు దగ్ధమైన సంఘటన మండల పరిధి కొత్తూరు గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది ఈ అగ్ని ప్రమాద సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే కొత్తూరు గ్రామానికి చెందిన కురుసం కృష్ణమూర్తి అనే ఆదివాసి గిరిజన రైతుకు చెందిన గడ్డి ఇంట్లో సోమవారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఇంటిలో అమర్చి ఉన్న విద్యుత్ మీటర్ నుండి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి దీన్ని గమనించిన కుటుంబీకులు బయటకు పరుగులు తీసి చుట్టుపక్కల వారికి తెలియజేయగా అప్పటికే మంటలు క్షణాలలో ఇల్లంతా చుట్టుముట్టాయి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో ఇంట్లోకి వెళ్లి సామాన్లు బయటకు తీసే ప్రయత్నం చేయడానికి స్థానికులు భయపడ్డారు కొద్దిసేపటికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు తీసి మంటలను ఇతర ఇళ్లకు వ్యాపించకుండా ఆర్పే ప్రయత్నం చేశారు.